## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, ఫిబ్రవరి 15, 2026 పేజీలు: 7




# అసలు కామారెడ్డిలో ఏం జరుగుతోంది..?

- అధికార పీఠం కోసం తాపత్రయం
- ప్రధాన పార్టీలు సైతం హోరాహోరీ
- అధికార పార్టీ పై స్పష్టత.?
- చక్రం తిప్పనున్న బడా నేతలు
- మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరలో

**కామారెడ్డి డెస్క్ ఫిబ్రవరి 14. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి లో జరిగిన మున్సిపల్ ఎన్నికల పోరులో రసవత్తరంగా ఎన్నికలు జరిగినప్పటికీ ఎవరికి వారు యమునా తీరే అనే స్థాయిలో అభ్యర్థులు జోరుగా ప్రచారం చేసి ప్రజాభిప్రాయం మేరకు గెలుపొందిన అభ్యర్థుల లో ఓవైపు సంతోషం అదేవిధంగా చైర్మన్ పీఠం ఎవరికి వరించునో అని సందిగ్ధంలో గెలిచిన నూతన అభ్యర్థుల లో ఉత్కంఠ. ఓవైపు ఫలితాలు ఫలించగానే అధికార పీఠం దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు రంగం సిద్ధం చేసుకున్నప్పటికీ సమస్య కొలిక్కి రావడం లేదు, ముఖ్యంగా అధికార పీఠం చేజిక్కించుకోవాలంటే మ్యాజిక్యులర్

- మిగతా 2లో..



# చెలరేగుతున్న భూమాఫియా....?



- జంగంపల్లి లో భూమాఫియా ఆగడాలు
- భూ కబ్జాలో ప్రాణాలకు సైతం లెక్కలేదు
- రెప్పపాటులో రికార్డుల తారుమారు
- 50 ఏళ్లుగా భూ మాఫియాకు నిలువెత్తు సాక్ష్యంగా చింతకుంట బాపురెడ్డి కథనం
- ఆగమైతున్న మధ్యతరగతి కుటుంబాలు

2 లో

# నేడే మహాశివరాత్రి



**రామారెడ్డి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)**

ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వ దినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ ఉంటారు. పరమశివుడు, పార్వతి అమ్మవారి కళ్యాణం జరిగినట్లు పురాణాలలో ఉంది. మహాశివరాత్రి రోజున శివుని అనుగ్రహం మరియు ఆశీర్వాదంపొందడానికి చాలా ప్రత్యేకమైనదిగా పెద్దవారు భావిస్తారు. హిందూ పంచాంగం ప్రకారం మహాశివరాత్రి

- మిగతా 2లో..

# నేడే మహాశివరాత్రి

శుభ సమయం ఫిబ్రవరి 15 రోజు నుండి 16 వ తేదీ వరకు ఉంటుంది.అదే సమయంలో ఉపవాసం ఫిబ్రవరి 15 ఉదయం నుంచి పాటిస్తారు.ఈ సారి మహాశివరాత్రి ఫిబ్రవరి 15 న మహాశివరాత్రి రోజున శివుని విగ్రహానికి పంచామృతంతో అభిషేకం చేయాలి.ఆ సమయంలో నీటిలో కాస్త కుంకుమ పువ్వు వేసి, కుంకుమ లేకపోతే పాలతో అభిషేకం చేయడం మంచిది.మహాశివరాత్రి రోజు రాత్రి అంతా దీపం వెలిగించాలి
శివునికి తెల్లచందనం తిలకం ఎంతో ఇష్టం.ఆ తర్వాత తులసి, జాజికాయ, ఉమ్మెత్త పువ్వులు, పండ్లు, పాయసం, తమలపాకులు, పరిమళ ద్రవ్యాలు సమర్పించడం మంచిది.ఆ తర్వాత శివుడు, పార్వతి తల్లికి పాయసం సమర్పించాలి.వీటిని నైవేద్యంగా సమర్పించిన తర్వాత ఓం నమో భగవతే రుద్రాయ, ఓం నమః శివాయ రుద్రాయ శాంభవాయ భవానీపతయే నమో నమః అనే మంత్రాన్ని జపించాలి ఈరోజు నా శివపురాన్ని పాటించడం ఎంతో మంచిది.



మహాశివరాత్రి ప్రాముఖ్యత ఎందుకు జరుపుకుంటారు..?

మహాశివరాత్రి ఎందుకు జరుపుకుంటారన్న దానికి సంబంధించి పురాణాల్లో అనేక కథలున్నాయి. మహాశివరాత్రి అనేది శివుడు సృష్టిని కాపాడేందుకు తాండవ నృత్యం చేసిన రోజని కొన్ని పురాణాలు చెబితే, శివుడు, పార్వతీ దేవిని వివాహం చేసుకున్న రోజని మరికొన్ని చెబుతున్నాయి. ఒక కథ ప్రకారం సముద్ర మథనంలో ఉద్భవించిన గరళం ప్రపంచాన్ని నాశనం చేస్తుందని భావించి కొందరు దేవతలు, రాక్షసులు సాయం కోసం శివుని వద్దకు వెళ్లారు. అప్పుడు సృష్టి వినాశనాన్ని నివారించేందుకు సముద్రం చిమ్మే విషాన్ని శివుడు గరళంలో దాచుకుంటాడు. అప్పట్నుంచి శివుని కంఠం నీలి రంగులోకి మారిపోయిందని కొందరు చెబుతూ ఉంటారు. అంతే కాదు అందుకే శివునికి నీల కంఠ అన్న పేరు వచ్చిందని నమ్ముతారు.

ఉపవాసం ఎలా చేస్తారు..?

మహా శివరాత్రిని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక రాష్ట్రాలు భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు. అయితే ఈ రోజున చాలా మంది భక్తులు శివ లింగానికి పాలు, చందనం, నెయ్యి, పంచదార తదితర వస్తువులతో అభిషేకం చేస్తూ, శివార్చన నిర్వహిస్తారు. శివ భక్తులు 24గంటలు ఉపవాస దీక్ష, జాగారం చేసి మరుసటి రోజు ఉదయం దీక్షను విరమిస్తారు. మహా శివరాత్రిని ఎక్కువగా రాత్రిపూట ఘనంగా జరుపుకుంటారు. అందుకే మిగతా పండుగల కంటే ఈ పండుగ భిన్నంగా ఉంటుంది.భక్తులు ఉపవాసం ఉంటూనే రాగులు, సాబుదానా, పండ్లు తదితర సాత్విక ఆహారాన్ని తీసుకుంటారు. మరికొందరు రోజంతా చుక్క నీరు కూడా తీసుకోకుండా కఠినమైన 'నిర్జల' వ్రతాన్ని అనుసరిస్తారు. అయితే ఈ ఉపవాసాలు అనారోగ్యంతో ఉన్నవారికి, వృద్ధులకు లేదా గర్భిణులకు మంచివి కావని వైద్యులు చెబుతుంటారు. భక్తులు మహాశివరాత్రి ఉపవాసం రోజున తేలికపాటి శాకాహారం మాత్రమే తీసుకోవాలి. ఉపవాసం ఉన్నవారు పండుగ ముందు రోజు ఒక్కసారి మాత్రమే తినాలి. మరుసటి రోజు ఉదయం నుంచి తరువాతి రోజు ఉదయం వరకు ఉపవాసం ఉంటానని 'సంకల్పం' తీసుకోవాలి . మరుసటి రోజు సూర్యోదయం తర్వాత మాత్రమే ఉపవాసాన్ని విరమించాలి

ఉపవాసం చేసేటపుడు గుర్తుంచుకోవాల్సిన విషయాలు...!

ఉపవాసం రోజున సూర్యోదయం కంటే ముందే నిద్ర లేవాలి,తలస్నానం చేసి శుభ్రమైన తెల్లని దుస్తులను ధరించాలి.రోజంతా ఓం నమః శివాయ అనే జపాన్ని పఠిస్తూ ఉండాలి.
ఉపవాసం చేసే భక్తులు శివ పూజకు ముందు మరోసారి సాయంత్రం స్నానం చేయాలి. మరుసటి రోజు ఉదయం మళ్లీ స్నానం చేసి, పూజ చేసి తమ ఉపవాసాన్ని విరమించాలి. శివునికి పాలు, ధాతుర పుష్పాలు, చందనం, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార తదితరాలను నైవేద్యంగా సమర్పించవచ్చు.
పంచాంగం ప్రకారం వ్రత ఫలితం దక్కాలంటే
తెల్లవారుజామున చతుర్థశి తిథి ముగిస్తుండగా ఉపవాసం విరమించాలి.

శివరాత్రి రోజు తినకూడనివి...!

బియ్యం, గోధుమలు లేదా పప్పులతో చేసిన ఆహార పదార్థాలు,వెల్లులి, ఉల్లిపాయలు, మాంసాహారం, ముఖ్యంగా
శివలింగానికి కొబ్బరి నీళ్లు నైవేద్యంగా సమర్పించడం మంచిది కాదు. అని పండితులు తెలుపుతున్నారు.

## అసలు కామారెడ్డిలో ఏం జరుగుతోంది..?

25 రావాల్సింది ఇదే తరుణంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా వారికి 19 స్థానాలు కైవసం చేసుకోగా , ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులను చేర్చుకున్నారని సమాచారం ఇదే జరిగితే 22 కు చేరుతుంది తదుపరి ఎక్స్ అఫిషియో ఎంపీ ఓటు వేయగా మొత్తం స్థానాలు 23 కాంగ్రెస్ బలోపేతం చేస్తుంది. మిగతా రెండు స్థానాల కోసం తాపత్రయం వాడివేడిగా జరుగుతున్న సందర్భంలో సిట్టింగ్ ఎమ్మెల్యే బిజెపి క్యాడర్ 16 సీట్లు కైవసం చేసుకోగా,బిఆర్ఎస్ పార్టీ 11 స్థానాలు కైవసం చేసుకోవడం జరిగింది. మ్యాజిక్ ఫిగర్ 25 దక్కించుకునేందుకు ఇరు పార్టీలు బిజెపి, బిఆర్ఎస్ సయోధ్య కుదిరితే మ్యాజిక్ ఫిగర్ దాటిపోతుంది. మున్సిపల్ అధికార పీఠం చేజిక్కించుకోవడం ఖాయమని విశ్వసనీయవర్గాలు అయితే ఇక్కడ కొత్త రకమైన ట్విస్ట్ ఉందని రాజకీయ విశ్లేషకులు మాట్లాడుతున్నారు. మూడు సంవత్సరాలు బిజెపి మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకోవాలని తదుపరి రెండు సంవత్సరాలు బిఆర్ఎస్ అభ్యర్థి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాలని ఆలోచనలో సంధి కుదిరితే అధికార పార్టీకి మెజార్టీ వచ్చిన అధికార పీఠం చేజారిపోయినట్టేనా.? అయితే ఈ సయోధ్య కుదిరితే మున్సిపల్ చైర్మన్ పీఠం బిజెపి, బీఆర్ఎస్ ఇరు పార్టీలు ఈ ఐదు సంవత్సరాలను పీఠం కైవసం చేసుకోవడం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు మేధావి వర్గం భావిస్తోంది.

### పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**సదాశివనగర్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్ లో గల శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని "పుడమి తల్లిని కాపాడుకుందాం" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు పుడమి తల్లికి ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతి మన జీవనాధారం అని, చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ వంటి చర్యల ద్వారా భూమిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. చిన్న వయస్సు నుంచే పర్యావరణంపై అవగాహన కల్పించడం అవసరమని, విద్యార్థులే భవిష్యత్‌లో పర్యావరణ రక్షకులుగా నిలవాలని ఆకాంక్షించారు. . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




# చెలరేగుతున్న భూమాఫియా....?

కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 14 భిక్కనూరు (ప్రజా జ్యోతి)

అసైన్మెంట్ భూములపై అరాచకపుశక్తుల కన్ను. లబ్ధిదారునికి సంబంధించిన పూర్తి వివరాలు రికార్డుల్లో భద్రంగా ఉన్నప్పటికీ,రాత్రికి రాత్రే రికార్డులను తారుమారు చేసి లబ్ధిదారులకు వెన్నులో వణుకు పుట్టిస్తున్న భూమాఫియా. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతు హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ...
చిన్న,సన్నకారు రైతుల అసైన్మెంట్ భూములపై బడా బాబులు కన్నేసి మధ్యతరగతి కుటుంబాలను కాటేసే విధంగా ప్రవర్తిస్తున్నారని, లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలు ఉన్నప్పటికీని, కబ్జాలో ఉండే సాగు చేస్తున్నప్పటికీ కూడా, రికార్డులు తారుమారు చేస్తూ, భూమిలోనుండి తప్పుకుంటేనే ప్రాణాలతో ఉంటారని భయభ్రాంతులకు గురి చేస్తూ భూ బకాసురులు వారి విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇంతలా జరుగుతున్నప్పటికీ, లబ్ధిదారులు అధికారుల చుట్టూ తిరిగి అలసిపోతున్నారు తప్ప వారికి న్యాయం జరగట్లేదని, తమ గ్రామానికి చెందిన చింతకుంట బాపురెడ్డి ప్రత్యక్ష సాక్షమని, తన భూమిని సాగు చేసుకునే హక్కు కోసం పోరాడి తన సొంత కొడుకుని సైతం కోల్పోయి మౌనంగా రోదిస్తున్నాడు. ఇది తెలిసిన ఒక ఘటన మాత్రమే ఇలాంటి తెలియని ఘటనలు ఎన్నో.... ఇకనైనా జిల్లా అధికారులు, కలెక్టర్, ఆర్డీవో, అసైన్మెంట్ భూముల పరిరక్షణ బాధ్యత తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేకూర్చి అసాంఘిక శక్తుల చేతుల్లో నుండి సామాన్యుడిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. భూ మాఫియాను ప్రోత్సహించిన, దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గోత్రాల శివశంకర్ అధికారులను డిమాండ్ చేశాడు.







# క్యాసంపల్లి తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండల పరిధిలోని క్యాసంపల్లి తండాలో బంజారా సమాజ ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జయంతి కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచి సమాజోద్ధరణ, సమైక్యత, ధర్మపరమైన విలువలను బోధించిన మహనీయుడని సర్పంచ్ తెలిపారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, భజన కార్యక్రమాలు, యువతతో చర్చా వేదికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జయంతి సందర్భంగా గ్రామంలోని యువకులు సంప్రదాయ వేషధారణలో ఊరేగింపు నిర్వహించనున్నారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, పెద్దలు కలిసి సామూహిక అన్నదానం కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా ఈ వేడుకలు నిర్వహించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జయంతి వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. క్యాసంపల్లి తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరగనున్నాయి.



# బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్

## -నేడు సేవాలాల్ మహారాజ్ జయంతి
## -పండగల సేవాలాల్ జయంతి ఉత్సవాలు...



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):**

.ఈ సృష్టి మీద రోజుకు ఎందరో పుడుతూ ఉంటారు, ఎందరూ గిడుతూ ఉంటారు. అందులో కొందరు మాత్రమే మహనీయులుగా అవతార పురుషులుగా ఆరాధ్యదైవాలు చరిత్ర పుట్టలో నిలిచి, చరిత్రను తిరగరాసి ఆదర్శవంతులుగా సమాజంలో నిలుస్తారు. మరికొంత మంది మాత్రం చరిత్ర సృష్టిస్తారు.. ఆ కోవకు చెందిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్...బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు. బంజారాలకు దశ ,దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ జన్మించారని చరిత్రకారులు చెబుతుంటారు. బంజారా జాతి ఔనత్వాన్ని ప్రపంచానికి చాటేలా ఆ హింస సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో ఇతర కులాల వారికి కూడా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆదర్శంగా నిలిచారు. మహారాజ్ దేవత మేరామయాడికి సేవకుడిగా ఆమెకే షరతులు విధించి సాధించుకున్న భక్తుడు. బంజారాల ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేశారు. తమను హింస పెడుతున్న బ్రిటిష్ వారితో పోరాడి జాతి పునర్నిర్మాణానికి కృషి చేశారు. ఫిబ్రవరి 15న ఆయన జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తోంది. సేవాలాల్ మహారాజ్ అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ రాంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మాణిబాయి దంపతులకు జన్మించారు. భీమానాయక్ కు నలుగురు కుమారులు సేవాలాల్, హప, బాదు, బాణ, సేవాలాల్ మొదటి వారు. పుట్టుకతోనే మహా జ్ఞానిగా ఉన్నారు. చిన్నతనంలోనే సకల విద్యలను అభ్యసించారు. ఎవరికి కష్టం వచ్చినా వారి సమస్యలను పరిష్కరించేవారు. ఒకరోజు మేరామయాడి కలలో దర్శనమిచ్చి సేవాలాల్ ను భగత్ గా మారాలని సూచించింది. తాను మద్యం ముట్టనని, మాంసం తిననని రక్తతర్పణ చేయలేననీ, మద్యాన్ని నైవేద్యంగా ఇవ్వడం చేయలేనని సేవాలాల్ చెబుతారు. భక్తితో మాత్రమే పూజించగలనని విన్నవిస్తారు. దీంతో మేరామాయాడి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. సేవాలాల్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతుంది. సేవాలాల్ చిన్న తమ్ముడు బాణాను, ఆంబోతును, గుర్రాలను, 3,755 పశువులను పూర్తిగా నాశనం చేస్తుంది. సేవాలాల్ కు ఒక పూట భోజనం కూడా కరవవుతుంది

తన జీవిత కాలంలో ప్రజల శ్రేయస్సును కోరుకుంటూ స్వశక్తితో జీవించే మార్గాన్ని చూపిస్తూ తండా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను పారదొలి సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను, ఆర్థిక అసమానత్వంతో కృంగిపోతున్న సమాజాన్ని రూపుమాపడానికి అనేక సంస్కరణలు ఉద్యమంలాగా చేపట్టి తండా తండా తిరిగి చైతన్యం పరుస్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి తన జీవితాన్ని త్యాగం చేసి సమాజ సేవ కోసం అంకితం చేసిన మహనీయుడు సేవాలాల్ తన పేరులో ఉన్న సేవాభావాన్ని మాటల్లో చెప్పకుండా తాను అనుకున్న ప్రతి పనిని ఆచరణలో చేస్తూ ప్రజల మనలను పొందారు. దేశవ్యాప్తంగా ప్రజల ఆరాధ్యదైవంగా నేడు కొలువబడుతున్నారు. అందుకే నేడు వారిని ఆదర్శంగా తీసుకొని బంజారా సమాజంలో ఐక్యమత్యంగా ముందుకు సాగుతుంది అని భావించవచ్చు.

సేవాలాల్ మహారాజ్ భక్తజనుల ఆరాధ్యదైవంగా దేశవ్యాప్తంగా బంజారా సమాజంలో భగవత్ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక కాంతి వీరుడుగా పూజించబడుతున్న ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆనాడు. సమాజంలో ఆ శాంతి సంక్షోభంతో ఉన్నప్పుడు తన ధర్మ బోధనల ద్వారా జాతిని ధర్మమార్గంలో నడిపించి జాగ్రత్త పరిచి బంజారా సమాజంలో ఆదర్శం ఐక్యమత్యాన్ని చూపించిన బంజారా జాతి యొక్క శక్తిని శాంతిని ఉత్సాహాన్ని ఐక్యమత్యాన్ని పెంపొందించు తపస్వి దైవం సంభూత సంపన్నుడు బంజారా జాతిని దశ దిశా నిర్దేశిస్తు సంరక్షిస్తున్న దైవం శ్రీ భగవాన్ సేవాలాల్ మహారాజ్ గారు బంజారా జాతీలో అతి చిన్న వయసులోనే తన అమూల్యమైన సందేశంతో దశ దిశా నిర్దేశస్తూ సమాజంలో అనేక సామాజిక సంస్కరణలు చేపట్టి నిరంతరం సమాజసేవ వారికి తన జీవితాన్ని త్యాగం చేసి దైవ సన్నిధి చేరుస్తున్నారు. ఆయన మార్గాన్ని ఆదేశిక సూత్రాలను పాటించి పుణ్యాత్ముల అవుదాం...

### మేరామాయాడికే షరతులు....

సేవాలాల్ మేరామాయాడికి కొన్ని షరతులు పెట్టి తను భగత్ గా ఉంటానని మాట ఇస్తాడు. శాఖాహారిగా ఉంటూ మద్యం సేవించబోనని సేవకుడిగా మారుతాడు. మేరామాయాడి అనుగ్రహించి అతని తమ్ముని పునరుజ్జీవింజేసి, సంపదను తిరిగి ఇస్తుంది. మేరామాయాడికి సవత్సరానికి ఒక సారి కడవ్, చుర్మో, పిండి వంటలు నైవేద్యం సమర్పిస్తామని, జీవహింసను చేయబోమని చెబుతాడు. సేవాలాల్ తన చివరిదశలో యవాత్మల్ జిల్లా డిగ్రాస్ తాలూకాలోని రాయి అనే తాండలో నివసించారు. తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన సేవాలాల్ 1806 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని బేరర్ అకొలా జిల్లాలకు డిగ్రాస్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో పౌర అనే గ్రామంలో నిర్యాణం చెందారు. ఆయన కుటుంబీకులు రెండు మందిరాలను నిర్మించారు. ఒకటి సేవాలాల్ మహారాజ్ కోసం, మరొకటి మేరామాయాడి కోసం. ఏటా ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా గుత్తి నియోజకవర్గంలో సేవాగఢ్, భోగ్ బండార్ నిర్వహిస్తారు.

### ప్రతి తండాలో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించాలి :లంబాడీల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్

బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు. ప్రతి తండాలో భోగ్ భండారో కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ కార్యక్రమాలు చేపట్టాలి. సేవాలాల్ మహారాజ్ ను బంజారా సోదరులందరు ఆదర్శంగా తీసుకోవాలని మిగతా నాయక్,బంజారాలందరూ తమ సంస్కృతిని కాపాడుకుంటూ సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా తీసుకోవాలి. జాతి అభ్యున్నతి కోసం పోరాటం చేసిన ఘనత సేవాలాల్ మహారాజ్ కే దక్కుతుంది. ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరం.



**లంబాడీల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్**

# శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 14 భిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ స్వయంభు సిద్ధ రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి నీ పురస్కరించుకొని 14, 15, 16 తేదీలలో ఆలయాన్ని దర్శించనున్న భక్తులను దృష్టిలో పెట్టుకొని బిక్కనూరు పట్టణ ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఈ వైద్య శిబిరం నిర్వహణలో హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆశా కార్యకర్తలు స్వరూప, అనురాధ పాల్గొంటారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దుంపల శ్రీకాంత్ నానమ్మ మృతి చెందగా శనివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుంపల బాలరాజు, రేకులపల్లి సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారంలో ముందంజ

**- బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివ రాములు**
**- సొంత నిధులతో తాగునీటి సమస్య కు చెక్**

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 14 భిక్కనూరు (ప్రజా జ్యోతి)

భిక్కనూరు మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, 2వ వార్డ్ మెంబర్ అయిన ఈర్ల శివరాములు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాలేదనో, మంజూరు అయినాక పని చేస్తాను అని కాకుండా,తన వార్డులో ఉన్న ప్రధాన సమస్య అయిన తాగునీటి సమస్యను పరిష్కరించడానికి... తన సొంత డబ్బుతో కొత్త మోటారును బిగించి తాగునీటి సమస్యకు చెక్ పెట్టి రెండవ వార్డ్ ప్రజల మనసును గెలుచుకున్నాడు. ఇదే కాకుండా వార్డులో ఇంకా ఏ ఇతర సమస్యలు ఉన్నా కూడా పరిష్కరించడంలో వెనకడుగు వేసేది లేదని తెలిపాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రాములు, ఉప సర్పంచ్ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు, వార్డు మెంబర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్, జూదం కేసుల్లో పట్టుబడ్డ వారికి పోలీసుల కౌన్సెలింగ్

## మత్తులో డ్రైవింగ్.. మృత్యువుతో ఛేజింగ్ ప్రాణాలతో చెలగాటం వద్దు





**సదాశివనగర్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో సదాశివనగర్ పోలీసులు తమ నిరంతర నిఘాను ముమ్మరం చేశారు.

ఈ క్రమంలో సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు జూదం లకేసుల్లో పట్టుబడిన వ్యక్తులకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. పట్టుబడిన వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు వారికి భారీ జరిమానాలు విధించింది. అయితే, గతంలో ఎటువంటి నేర చరిత్ర లేకపోవడంతో, మొదటి తప్పుగా పరిగణించి జరిమానాతో పాటు కఠిన హెచ్చరికలు జారీ చేసి విడిచిపెట్టారు.

ఒక్క క్షణం మత్తు.. కుటుంబానికి తీరని లోటు

కౌన్సెలింగ్ సందర్భంగా పోలీసులు నిందితులకు కళ్ళు తెరిపించేలా హితవు పలికారు."మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధం మాత్రమే కాదు, మీ జీవిత భవిష్యత్తును తలకిందులు చేసే ప్రమాదకర చర్య" అని హెచ్చరించారు. ముఖ్యంగా నేషనల్ హైవే 44 పై ఇటీవల చోటుచేసుకున్న ఘోర ప్రమాదాలను ఉదాహరణగా చూపిస్తూ, "ఒక్క క్షణం మత్తు కోసం ప్రాణాలను పణంగా పెట్టి, మీ వెనుక ఉన్న కుటుంబాలను అనాథలుగా మార్చవద్దు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే, జూదం వల్ల కలిగే ఆర్థిక నష్టాలు, కుటుంబాల్లో కలిగే కలహాలు, సమాజంలో ఎదురయ్యే అవమానాల గురించి విపులంగా అవగాహన కల్పించారు.పునరావృతమైతే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

ఇకపై ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినా లేదా జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా చట్టం తన పని తాను చేసుకుంటుందని పోలీసులు స్పష్టం చేశారు. అటువంటి వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, నేరుగా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.సదాశివనగర్ ఎస్ హెచ్ఓ పుష్ప రాజ్ మాట్లాడుతూ..

"ప్రజల ప్రాణ భద్రత, కుటుంబాల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా మెలుగుతూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.

# దేదీప్యమానంగా సిద్ధ రామేశ్వరాలయం

- ప్రత్యేక ఏర్పాట్లతో ముస్తాబైన స్వయంభు క్షేత్రం
- భక్తుల కు ప్రత్యేక వసతులు



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 14 బిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్ధ రామేశ్వర స్వయంభులింగ మహాక్షేత్రానికి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక విద్యుత్ కాంతులతో విరాజిల్లుతుంది. దూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అన్ని సదుపాయాలను సమకూర్చినట్టు ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలను ఏర్పాటు చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం భజనలతో కూడిన జాగరణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

# మిత్రుని కుటుంబానికి బాసట

**రామారెడ్డి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో గత పక్షం రోజుల క్రితం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ సరఫరా ప్రమాదంతో మృతి చెందిన కాటం రవి కుటుంబానికి, మృతుడి మిత్ర బృందం యువసేన యూత్ సభ్యులు దృఢమైన సంకల్పంతో బాధ్యత కుటుంబానికి అండగా నిలవాలన్న సదురుద్దేశంతో ఒకరికి ఒకరు సహాయంగా మిత్రబృంద సభ్యులు, అదేవిధంగా గ్రామంలోని అన్ని వర్గాల యువకులు, నాయకులు, తదితరులు సహాయ నిమిత్తం పోగుచేసిన మొత్తం రూపాయలు సుమారు 207000/- రూపాయలు శుక్రవారం స్థానిక గ్రామీణ బ్యాంకులో మృతుడి ఇద్దరు కుమారులకు ఒక్కొక్కరికి 103500/- రూపాయల చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేసి బాండును కుటుంబ సభ్యులకు అందజేసిన మిత్ర బృందం. ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ వారి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇద్దమూ అనే ఆలోచనతో మిత్రుడు అకాల మరణంతో మృతి చెందగా వారి కుటుంబం కొరకు ఏదైనా భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఈ యొక్క చిన్న సహాయం చేయడానికి చేయూత పరంగా ఇద్దరు కుమారులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఈ చిన్న ప్రయత్నం చేయడం జరిగింది.యువసేనా మిత్రలు ఇచ్చిన పిలుపు మేరకు గ్రామ మరియు మండల పరిసర ప్రాంత,ప్రజలు,యువకులు తమకు తోచినంత ఆర్థిక సహాయం చేసి పెద్ద మనసు చాటి వారి కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చిన ప్రతి ఒక్కరికి యువసేనా యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబంతో పాటు యువసేన యువజన సంఘ సభ్యులు గాండ్ల లింబాద్రి, బండ కింది రమేష్, కుశనుల చందు, బోల్గం శ్రీనివాస్, తుపాకుల రామా గౌడ్, లింగార భోజన లింబాద్రి, కాటం రమేష్, పూర్ణచందర్, కర్రల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గాంధారిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయ ఉత్సవ సంబరాలు



**గాంధారి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**


గాంధారి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు . స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించిన సందర్భంగా మండల కేంద్రం లో ఆనందోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి విజయాన్ని జరుపుకున్నారు. పార్టీ జెండాలు ఊపుతూ నినాదాలతో మండలంలో మారుమోగింది. అనంతరం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకిచ్చిన మద్దతు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలే తమ లక్ష్యమని, ప్రజాభిమానంతో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగుతుందని వారు తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

## ఏ ఐ బి ఎస్ ఎస్ మండల అధ్యక్షులు బొట్టు మోతీరాం నాయక్

**గాంధారి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ జగదాంబ దేవి -- శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నేడు ఉదయం 10:30 గంటలకు ఆలయం ప్రాంగణంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బొట్టు మోతీరాం నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గాంధారి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..మండల పరిధిలోని బంజారా నాయకులు, లబాన సోదరులు, ప్రతి తాండా నాయకులు, కార్బారిలు, పూజారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహారాజ్ గారి దివ్య ఆశీస్సులతో అందరూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని ఆకాంక్షించారు.ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం, భోగ్ బండార్ కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మహారాజ్ కృపతో కార్యక్రమం ఘన విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ శంకర్ నాయక్, నాయక్ భాగ్య నాయక్, మోజిరం నాయక్ (మాజీ సర్పంచ్), డైరెక్టర్ మోతీలాల్ నాయక్, ఏఐబీఎస్ఎస్ ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, సర్పంచ్‌లు మీట్యా నాయక్, గణేష్ నాయక్, రవి నాయక్, అలాగే లకావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, పాలేందర్, దుర్గం శివాజీ, రామ్, పూమా నాయక్, శంకర్ నాయక్ (కాటేవాడి) తదితరులు పాల్గొన్నారు.



# త్రిలింగ రామేశ్వర ఆలయ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఎస్పీ

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయ క్యాలెండర్ ను శనివారం ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. దేవాలయంలో ఆదివారం నుంచి జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ తో మాట్లాడి వివరాలు సేకరించారు.అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా పరిధిలోని పాల్వంచ -- భవానిపేట గ్రామాల మధ్య గల రా.౧--11 రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది.ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని గుర్తించి, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు మరియు వాహనదారులకు స్పష్టమైన హెచ్చరికలు అందించేందుకు రేడియం స్టిక్కర్లు కలిగిన 9 డ్రమ్ములను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే ప్రదేశంలో గతంలో కూడా 12 రేడియం డ్రమ్ములు ఏర్పాటు చేయబడిన విషయం తెలిసిందే. ఈ చర్యల ద్వారా రాత్రి సమయంలో కూడా వాహనదారులకు ప్రమాద సూచనలు స్పష్టంగా కనిపించి, ప్రమాదాల నివారణకు సహాయపడుతుంది.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి పోలీస్ పరిధిలోని కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామన్, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అనిల్, మాచారెడ్డి పోలీస్ సిబ్బంది, పాల్వంచ మరియు భవానిపేట గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.




రహదారులపై వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలీసు శాఖ చేపడుతున్న ఈ చర్యలు రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# శ్రీలొంక రామలింగేశ్వర ఆలయంలో ఎల్కేజీ విద్యార్థుల సందడి





## మహాశివరాత్రి ముందు ఫీల్డ్ ట్రిప్‌గా దర్శనం

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 14 (ప్రజా జ్యోతి)**
మహాశివరాత్రి వేడుకల ముందు శ్రీలొంక రామలింగేశ్వర ఆలయంలో చిన్నారుల సందడి నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ ఎల్కేజీ పాఠశాల విద్యార్థులు సిరికొండ మండల కేంద్రానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న దట్టమైన అడవి కొండల మధ్య ఉన్న శ్రీలొంక రామలింగేశ్వర ఆలయాన్ని శనివారం ఫీల్డ్ ట్రిప్ సందర్భంగా ఆలయాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రకృతి అందాలతో విరాజిల్లుతున్న ఈ క్షేత్రానికి విద్యార్థులను తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ పరిసరాల ఆహ్లాదకర వాతావరణం చిన్నారులను ఆకట్టుకుందని తెలిపారు. "ఇక్కడికి రావడం మా విద్యార్థులకు ఇదే మొదటిసారి. వారికి ఇది మధురానుభూతిగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.రేపటి నుండి ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిన్నారులను దర్శనానికి తీసుకువచ్చామని, వారు మంచి చదువు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని స్వామివారిని ప్రార్థించామని చెప్పారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు.
చిన్నారులు ఆలయ శోభను ఆస్వాదిస్తూ భక్తి పరవశంతో స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మహాశివరాత్రి జాతరకు శ్రీలొంక ఆలయం సిద్ధం

## కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు భక్తుల రాకపోకలకు ప్రత్యేక బస్సులు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 14 (ప్రజా జ్యోతి)**
మహాశివరాత్రి సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో వెలసిన శ్రీలొంక రామలింగేశ్వర ఆలయం జాతర శోభతో ముస్తాబైంది. మహాశివరాత్రి రోజున జరిగే కళ్యాణ మహోత్సవం, జాతర వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.
ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణం శుభ్రపరచడం, విద్యుత్ దీపాలతో అలంకరణ, ప్రత్యేక పూజల నిర్వహణ, భక్తుల కోసం తాగునీరు, విశ్రాంతి వసతులు, క్యూలైన్ వ్యవస్థ, పార్కింగ్ సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సమకూర్చామని వివరించారు.
ముఖ్యంగా కళ్యాణ మహోత్సవం రోజున తొక్కిసలాటలు చోటుచేసుకోకుండా క్రమబద్ధమైన దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా బారికేడ్లు ఏర్పాటు చేసి, వేర్వేరు ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు కల్పించినట్లు చెప్పారు.
సిరికొండ మండల కేంద్రం నుండి లొంక ఆలయం వరకు భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని కమిటీ సభ్యులు వెల్లడించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.
మహాశివరాత్రి సందర్భంగా జరిగే కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఆస్వాదించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ జాతర వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలంకరించనున్నాయని తెలిపారు



# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు

**సదాశివనగర్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**



బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ సదాశివనగర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మాలోత్ విజయకుమార్, వజ్జపల్లి తాండ సర్పంచ్ సంధ్య అన్నారు. వీరుడిగా, సంఘసంస్కర్ గా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండల గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తిస్తూ ప్రతి తండాల్లో ఇంటింటా భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడటానికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి గొప్పదని వెల్లడించారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకొనే దిశగా సంత్ సేవాలాల్ జీవితాంతం పోరాటం సాగించారని పేర్కొన్నారు.

# పుల్వామా అమర జవాన్లకు గాంధారిలో లబనా యువకుల నివాళి



**గాంధారి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని లబనా యువకులు పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన భారత సైనికులకు భావోద్వేగపూర్వకంగా నివాళులు అర్పించారు. పుల్వామా దాడి వార్షిక సందర్భాన్ని పురస్కరించుకుని యువకులు కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించి అమర జవాన్ల త్యాగాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న యువకులు అమరుల చిత్రపటాల ముందు దీపాలు వెలిగించి రెండు నిమిషాల మౌనం పాటించారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని వారు పేర్కొన్నారు.దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుతూ వీర మరణం పొందిన జవాన్ల సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని యువకులు తెలిపారు. యువత దేశభక్తి భావంతో ముందుకు సాగాలని, అమరుల ఆశయాలను సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లబనా యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ సంబరాలు

**రామారెడ్డి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రం బస్టాండ్ ప్రాంగణంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఆనందోత్సాహాలతో సంతోషంగా సమావేశమై
ఎల్లారెడ్డిలో మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించి మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో కాంగ్రెస్ బలపడుతోందని కార్యకర్తలు మండల కేంద్రంలో టపాసులు పేల్చి, సీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, కన్వీనర్ రవీందర్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, ఏఎంసీ డైరెక్టర్ రావు ఫ్, రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఇసనపల్లి సర్పంచ్ డోకి లచ్చయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాగరణలో జగద్గురు... నేడే మహాశివరాత్రి మహిమ

**ఉపవాసం, అభిషేకం, జపంతో శివనామ స్మరణ**

**ఆలయాల్లో కళ్యాణోత్సవాలు... భక్తులతో కిటకిటలాడే శివక్షేత్రాలు**

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 14 (ప్రజా జ్యోతి)**

ఫాల్గుణ మాస కృష్ణ చతుర్దశి నాడు ఆచరించే మహాశివరాత్రి హిందువుల అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో ఒకటి. జగత్తుకు సృష్టి, స్థితి, లయకారకుడిగా భావించే శివుడును ఆరాధించే ఈ రాత్రికి ఆధ్యాత్మికంగా విశేషమైన ప్రాధాన్యం ఉంది. 'జాగరణ'తో గడిపే ఈ పవిత్ర రాత్రి భక్తులకు ఆత్మశుద్ధి, చైతన్యానికి సంకేతంగా భావించబడుతుంది.

పురాణాల ప్రకారం ఈ రోజునే శివపార్వతుల దివ్య కల్యాణం జరిగినట్లు విశ్వాసం. అందుకే రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో కళ్యాణోత్సవాలు, రుద్రాభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహిస్తారు. పాలు, పెరుగు, తేనె, చక్కెర, గంగాజలంతో అభిషేకం చేయడం, బిల్వదళాలు సమర్పించడం శుభప్రదమని భావిస్తారు. "ఓం నమః శివాయ" మంత్రోచ్చారణతో ఆలయాలు మారుమోగుతాయి.

మహాశివరాత్రి రోజున ఉపవాస దీక్ష పాటిస్తూ భక్తులు రాత్రంతా జాగరణ చేస్తారు. నాలుగు యామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన శివుడిని స్మరించుకోవడం ద్వారా పాపక్షయం కలిగి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదిస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.



జిల్లాలోని ప్రధాన శివాలయాలు ఇప్పటికే విద్యుత్ దీపాలతో అలంకరించబడి భక్తులతో కళకళలాడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలుస్తున్నారు. భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికత సమ్మేళనంగా మహాశివరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి.

# ధూప్య తండాలో డాక్టర్ రామారావు మహారాజు విగ్రహ ప్రతిష్ఠ



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 14 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని ధూప్య తండాలో డాక్టర్ రామారావు మహారాజు విగ్రహాన్ని శనివారం ఘనంగా ప్రతిష్ఠించారు. గ్రామ ప్రజలు తమవంతుగా చందాల రూపంలో సమకూర్చిన నిధులతో విగ్రహాన్ని తయారు చేయించి మహారాష్ట్రలోని పోహార్ నుంచి తెప్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించగా, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, మంగళహారతులతో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

గ్రామాభివృద్ధి, ఐక్యతకు ప్రతీకగా ఈ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించామని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ధూప్య తండా ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ భూముల సర్వే

**ఖచ్చితమైన సర్వే సమాచారం కొరకు**

**ధర్పల్లి: ఫిబ్రవరి)14 (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో తాత్కాలిక వాలంటీర్ల నియామకం రోజుకు 1000 నుండి 1500 సంపాదించే అవకాశం ఉంది

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ భూముల సర్వే నిర్వహించి వాటి వివరాలు పూర్తిగా సేకరించాలని నిర్ణయంతో ఈ సర్వేను ప్రారంభించినట్లు తెలుస్తోంది 1621 గ్రామాలు 194 ఎకరాల సర్వే నంబర్లు 9785 గ్రామాలకు విలేజ్ మ్యాప్ 1074 లక్షల ప్రైవేట్ సర్వే నంబర్లు 826 గ్రామాల్లో పోడుభూములు సర్వే నిర్వహించాలనిఒక ఫోటోకు 7 రూపాయలు రోజుకు లక్ష్యం 150 నుంచి 200 సర్వే నంబర్లు రోజువారి ఆదాయం వెయ్యి నుండి పదిహేను వందల రూపాయలటి 10 రోజుల పదివేల నుంచి 15000 సంపాదన ఉంటుందని తెలిపారు దీనికి అర్హత బీఎస్సీ అగ్రికల్చర్, సైన్స్, ఇంటర్, టెన్త్ పాస్ అదే గ్రామానికి చెందిన వారే ఉండాలి. మొబైల్ యాప్ వినియోగం తెలిసుండాలి. సెలవు లేకుండా సర్వే పూర్తయ్యే వరకు పనిచేయాలి. 30.42 కోట్ల మొత్తం కేటాయింపు 293 కోట్ల వానకాలం ఖర్చు వాహనాల ఖర్చు



ఫోటోకు 7 రోజులు చెల్లింపు 100% కచ్చితంగా పంట సర్వే లక్ష్యంగానే ఇది సాగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు

# గడ్కోల్ ఆరోగ్య ఉప కేంద్రానికి వాటర్ ప్యూరిఫైయర్

**ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు**





**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 14 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలో రోగులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తడంతో ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి ముందుకొచ్చారు. ఉప కేంద్రంలో తాగునీటిని శుభ్రపరిచే ప్యూరిఫైయర్ లేకపోవడం వల్ల రోగులు, గర్భిణీలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఏఎన్ఎం ఆయన దృష్టికి తీసుకువచ్చింది.

దీనికి స్పందించిన ఉపసర్పంచ్ శనివారం తన సొంత నిధులతో వాటర్ ప్యూరిఫైయర్‌ను కొనుగోలు చేసి ఆరోగ్య ఉప కేంద్రంలో ఏర్పాటు చేశారు. దీంతో ఉప కేంద్రానికి వచ్చే రోగులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన ఉపసర్పంచ్‌ను అభినందించారు. గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న చొరవ ఆదర్శనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వార్డు సభ్యులు తలారి హేమంత్, గంభీరావుపేట వివో ఏ. స్వామి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో శివాజీ జయంతి శోభాయాత్రకు ఏర్పాట్లు.

**బోధన్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 19న బోధన్ పట్టణంలో భారీ శోభాయాత్రను నిర్వహించనున్నట్లు హిందూ వాహిని నాయకులు తెలిపారు. మధ్యాహ్నం 3:30 గంటలకు రకాసిపేట్ హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమయ్యే శోభాయాత్ర అంబేద్కర్ చౌరస్తా పాత బస్టాండ్, పోస్టాఫీస్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు సాగనుంది. అక్కడ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాలను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బోధన్ నగర కార్యవాహ దులిశెట్టి అనిల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని ప్రాంత శిక్షణ టోలి సభ్యుడు బండి శ్రవణ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవితాంతం హిందూ ధర్మ పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. చుట్టుపక్కల గ్రామాల యువకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులి సాయిలు, సుంకు శేఖర్, సురేష్ పటేల్, నగర సహ సంయోజకులు శ్రవణ్, విజయ్ సింగ్, గుంత శేఖర్, పాలకుర్తి లక్ష్మణ్, కేశవ్ మహేష్ తదితర కార్యకర్తలు, పాల్గొన్నారు.



# సీఎం కప్ బేస్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14**

నిజామాబాద్ జిల్లామిని స్టేడియం మరియు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఆర్మూర్ క్రీడా మైదానంలో జరిగిన నిజామాబాద్ జిల్లా సీఎం కప్ బేస్ బాల్ జిల్లా మహిళల మరియు పురుషుల జట్లను ఎంపిక చేసినట్లు డివైఎస్ఓ పవన్ కుమార్ తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 17 నుండి 20 వరకు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరగనున్న సీఎం కప్ రాష్ట్ర పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా బేస్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్,

జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శులు ఎం సుజాత, చిప్ప నవీన్, వ్యాయమ ఉపాధ్యాయులు నాగభూషణం, రమేష్, స్వప్న, కోచ్ లు అనికేత్, మౌనిక, రాహుల్ మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఏడాదికాలంగా పోస్ట్ కాళీ

**ఆయుర్వేద మందుల పంపిణీ లేదు**

ధర్పల్లి: ఫిబ్రవరి/ 14 (ప్రజా జ్యోతి)





ధర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో ఆయుష్ విభాగం వైద్యులు లేక వెల వెలబోతోంది ఏడాది కాలంగా పోస్ట్ ఖాళీగా ఉండడంతో ఆయుర్వేద మందుల పంపిణీ నిలిచిపోయింది దీంతో ఆయుర్వేద చికిత్స పొందే రోగులు ఆసుపత్రికి వచ్చి నిరాశతో తిరిగిపోతున్నారు. ఇటీవల నియమకాలు జరిగిన గాని రూరల్ ప్రాంతం కావడంతో వైద్యులు సుముఖంగా లేరు త్వరలో నియామకం జరుగుతుందని డాక్టర్ సుశాంత్ రెడ్డి తెలిపారు

# సేవాలాల్ మహారాజ్ జయంతిని పండగలాగా జరుపుకోవాలి

**ఇందల్ వాయి:( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 14**

ఆల్ ఇండియా బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో ఇందల్ వాయి మండల తొలి ఎంపిపి బాదావత్ రమేష్ నాయక్ బస్టాండ్ పరిధిలోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి బంజారులు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న జరుపుకుంటున్న బంజారా సమాజం ఆధ్యాత్మిక గురువు సామాజిక సంపూర్ణత సంస్కృత ఆయన సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు ఆయన 1739 ఫిబ్రవరి 15న జన్మించారు తెలంగాణలో ఆరోజు ను అధికారికంగా సెలవు దినముగా కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ముఖ్యమంత్రి సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా ఘనంగా ప్రతి మండలాల్లో ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సమితి అధ్యక్షులు ఈ సందర్భంలో డిమాండ్ చేశారు, సేవాలాల్ మహారాజ్ జననం 17 39 ఫిబ్రవరి 15 జన్మస్థలం ఆంధ్రప్రదేశ్ అప్పటి అనంతపురం జిల్లాల్లోని గుత్తి సమీపంలో ఓ తాండ పాత్ర గోర్ బంజారా సామాజిక కుటుంబంలో ఆయన జన్మించారు సమాజానికి ఆధ్యాత్మిక గురువు సామాజిక సంస్కృత సంస్కర్త నాయకుడు ప్రాముఖ్యత బంజారా సమాజాన్ని ఏకం చేసి వారి సంస్కృత సంప్రదాయాలను ప్రోత్సహించారు హిందూ ధర్మాన్ని వారికి పరిచయం చేశారు బంజారా తాండాలు సంఘాలు ఆ రోజును ప్రత్యేక పూజలు ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలతో జరుపుకుంటారు



బంజారాలకు కులదైవం ఇంటి దైవం గా భావించే బంజారా సంఘాలకు ఆయన ఒక స్పూర్తిగా భావించే దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఈ సందర్భంలో ఆల్ ఇండియా బంజారా సేవ సమితి అధ్యక్షులు రామావత్ మోహన్ నాయక్. తుకారం నాయక్. మాజీ ఎంపీపీ రమేష్ నాయక్. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.
ఇందల్ వాయి మండల తొలి ఎంపీపీ
రమేష్ నాయక్.రాజు నాయక్ జిల్లా సదర్ నాయక్
తుకారాం నాయక్ ఇందల్ వాయి మండల బంజారా సేవా సంఘ్ అధ్యక్షుడు
సొమ్లు నాయక్ ఉప అధ్యక్షుడు
రవీందర్ నాయక్ ప్రధాన కార్యదర్శి ఇందల్ వాయి మండల బంజారా నూతన సర్పంచ్ లు ఉప్పు సర్పంచ్ లు మరియు వార్డు మెంబర్లు పాల్గొన్నారు,

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. సీపీ సాయి చైతన్య



**బోధన్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం యువతకు డ్రగ్స్, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి చైతన్య జిల్లా పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు. సరదాగా ప్రారంభమైన అలవాటు క్రమంగా వ్యసనంగా మారి చదువు, కెరీర్, భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం, సరఫరా చట్టపరంగా నేరమని స్పష్టం చేశారు. డ్రగ్స్ కారణంగా ఆరోగ్య సమస్యలు, మానసిక అస్థిరత, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. మత్తు పదార్థాల ప్రభావంతో యువత తప్పు మార్గాల్లోకి వెళ్లి నేరాలకు పాల్పడే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా చేయడం, వాడడం లేదా వాటికి సహకరించడం కూడా నేరమేనని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్రగ్స్, నార్కోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద సమాచారం కోసం 1098 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ కవితా రెడ్డి, ట్రెజరర్ కేతం సంతోష్, సంయుక్త కార్యదర్శులు దుష్యంత్, శిరీష్, హితిన్, భీమాని, డా. ఉషారాణి, ఏసీపీ శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, సాంబిరెడ్డి, ట్రస్మా సభ్యులు శ్రీనివాస్, హరికృష్ణ, సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, కృష్ణ, ఎస్సైలు భాను ప్రకాష్, సందీప్, మనోజ్, మహేష్, భాస్కర్, మచ్చుంధర్ రెడ్డి తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృశ్రీ విద్యాసంస్థల వార్షికోత్సవం.



**బోధన్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

మాతృశ్రీ విద్యాసంస్థలు ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాయని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. బోధన్ పట్టణ శివారులోని మాతృశ్రీ పాఠశాల 29వ వార్షికోత్సవాన్ని శనివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ నాగయ్య, శ్రీనివాస్ ఏసీపీ, వెంకటనారాయణ సీఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాతృశ్రీ విద్యాసంస్థల అధినేత దివంగత సిరిగిరి దిగంబర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. దిగంబర్ రావు విద్యావ్యవస్థ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ జయశ్రీ, డైరెక్టర్లు సిరిగిరి శశాంక్, సిరిగిరి శృతి, మేనేజర్ సుభాష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శివరాత్రికి ముస్తాబైన రెంజల్ మండల శివాలయాలు.



**రెంజల్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెంజల్ మండలంలోని పలు గ్రామాల్లో గల శివాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తుల కోసం మండలంలోని ప్రధాన ఆలయాలన్ని విద్యుత్ దీపాలతో పూల అలంకరణలతో ఆలయాలన్ని ముస్తాబయ్యాయి. గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి పురస్కరించుకొని జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాలకు వేకువ జాము నుండే భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండడంతో ఆలయల కమిటీ సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంచినీటి సౌకర్యం, ఎండ నుండి రక్షణ కొరకు టెంట్లను ఏర్పాటు చేస్తున్నారు. శివరాత్రి మరుసటి రోజున ఆలయాల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

# ఆలయ ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ.



**బోధన్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని శ్రీ చక్రేశ్వర శివాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఎసిపి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని భద్రతా చర్యలు, క్యూలైన్ల నిర్వహణ, పార్కింగ్ సదుపాయాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆలయ ఈఓ రాములు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య శిబిరం, శుభ్రతతో పాటు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ, అర్చకులు మహేష్, వినోద్ పట్వారి, లక్ష్మణ్ పటేల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ

కమ్మర్ పల్లి ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి.
కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ పిప్పేర అనిల్ కుటుంబ సభ్యులను రాష్ట్ర సహకార చైర్మన్ మానల మోహన్ రెడ్డి శనివారం పరామర్శించారు.ఇటీవల అనిల్ సతీమణి మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న మోహన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట సర్పంచ్ ఏనుగందుల శైలెందర్,తిప్పిరెడ్డి శ్రీనివాస్,బొనగిరి భాస్కర్,కొమ్ముల రవీందర్, సుంకరి విజయ్ కుమార్, అవారి సత్యం,ఏలేటి మోహన్ రెడ్డి,బద్దం రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

